**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 30.12.2017.**

# <u>పోలీస్ కమీషనరేట్ పరిధిలో 'సెక్షన్-30' పోలీస్ యాక్ట్ అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు</u>

విజయవాడ నగర శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ **శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్.గారు** ***<u>ది.01.01.2018</u>*** నుండి ***<u>ది.31.03.2018 వరకు</u>*** నగరంలో ***<u>'సెక్షన్-30', 1861</u>*** పోలీస్ యాక్ట్ అమలుకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ సెక్షన్‌ను అనుసరించి విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ సభలు, ఊరేగింపులు,ధర్నాలు తదితర కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు విజయవాడ పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ముందస్తు అనుమతి పొందాలని తెలియజేస్తున్నాము.

అనుమతి లేకుండా ఎటువంటి బహిరంగ సభలు, ఉరేగింపులు, తదితర కార్యక్రమములు నిర్వహించకూడదు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొనబడును.

--xx--